



# శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

# రామరామ శతకం









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050015410


గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

**S**ai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

## భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

## http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీరామ



# శ్రీ రామరామశతకము

శ్రీ ద్వాది

తోకచిప్ప వేంకటప్పలరాజ విరచితము.

శ్రీశ్రీశ్రీ గంగుల నారాయణశాస్త్రిగారిచే పరిష్కృతము.

శ్రీయుత అలపాటి లక్ష్మయ్యచౌదరిగారి దత్తపుత్రుడగు
రామకోటేశ్వరచౌదరిగారి ద్రవ్యసహాయముచే

నరసరావుపేట రాజ్యరమా ముద్రాక్షరశాల యందు
ముద్రింపఁబడియె.

1934

[వెల 0-5-0.

# శ్రీ రామ రామ శతకము

## —♦ ఆంజనేయుని స్తుతి ♦—

సీ॥ శ్రీరాముకార్యంబు ♦ సిద్ధిగాఁజేసిన
వరయాంజనేయ నిఁ ♦ బ్రస్తుతింతు
శ్రీరామమంత్రంబు ♦ చిత్తంబులోనిల్పు
వరయాంజనేయ నిఁ ♦ బ్రస్తుతింతు
శ్రీరాముకరుణచే ♦ స్థిర పదార్థముగన్న
వరయాంజనేయ నిఁ ♦ బ్రస్తుతింతు
శ్రీరాముపదసేవ ♦ స్థిరభక్తితోఁజేయు
వరయాంజనేయునిన్ ♦ బ్రస్తుతింతు
గీ॥ అంజనీదేవి వరపుత్ర ♦ యార్యమిత్ర
నిన్నునమ్మితి నన్నేలు ♦ నిక్కమిపుడు
సంతగుడిపాటి పురవరుండు ♦ సత్యవంత
బుధజనానంద విజ్ఞాన ♦ పూర్ణచంద్ర॥ 2

సీ॥ శ్రీరామ పరమాత్మ ♦ సేవించి మున్ముందు
సత్యమార్గముగన్న ♦ జనకులార
మగనికి సేవలు ♦ మరువక సేయుచు
దైవంబుగా నెంచు ♦ తల్లులార
సర్వజీవులయందు ♦ సమబుద్ధిజూపుచు
శమముతో నుండెడు ♦ సాధులార
పరమ పావనమైన ♦ పరతత్త్వమార్గంబు
చెప్పిచూపెడి మహా ♦ సిద్ధులార
గీ॥ చదువనొక పద్దెమైనను ♦ సరిగరాదు
జానకీనాథు కృతినివ్వ ♦ బూనినాడ
రహిని శతకముపేరు శ్రీ ♦ రామరామ
శతకమంచని చెప్పితి ♦ సుతుడనంది॥ 3

సీ॥ శ్రీరామ నిన్నదా ♦ చిత్తమందున గొల్వ
దుఃఖంబులుండునా ♦ దురితహరణ
శ్రీరామ నీకథ ♦ సింగారముగ చెప్ప
మరల జన్మముయెత్త ♦ మరుపుగలదె
శ్రీరామ నీభక్త ♦ చెలిమి జేసినయెడ
కూర్మి గుణమ్ములు ♦ కూలిపోవె
శ్రీరామ నీపద ♦ సేవజేసినయెడ
తనకేమిగలదింక ♦ ధరణియందు
గీ॥ రామ శ్రీరామయని నిన్ను ♦ రాత్రి బవలు
ధ్యాన్నమొనరించు భక్తుల ♦ దరికిజేర్చు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ! 4

సీ॥ శ్రీరామనీపాద సేవజే ♦ సెదగాని
మాయ సంసారంబు ♦ మాన్పవయ్య
శ్రీరామనీనామ ♦ చింతయేమారను
పాపాత్ములతోపొందు ♦ నాపుమయ్య
శ్రీరామ నీవంశ ♦ చారిత్రమనెదను
కలియుగంబులోనన్ను ♦ గావుమయ్య
శ్రీరామ నీవేమి ♦ జెప్పిన జేసెద
ప్రక్క తోడుగనిల్చి ♦ బలుకవయ్య
గీ॥ నీదు దర్శనభాగ్యంబు ♦ నివ్వుమయ్య
పేదవాడను నామీద ♦ బిగువటయ్య
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ! 5

సీ॥ యేమహామహులిచే ♦ నీ సర్వజగమంత
పుట్టిపోవుచునుండు ♦ పూర్తిగాను
యెవ్వనిపాదంబు ♦ నిల సల్లరాతిని
భామగాఁజేసెను ♦ పారజూడ
యేమహాత్మునినుర్గ ♦ లేపొద్దు దప్పక
సద్భక్తితోఁగొల్చి ♦ సంతసింతు
యేదేవు సుచరిత్ర ♦ మేవేళలందైన
పరమేశ్వరుడు చెప్పు ♦ పార్వతికిని
గీ॥ యట్టిపరమాత్ము నిఖిలాత్ము ♦ నంతరాత్ము
నీవెయంచనిచాటితి ♦ నిజముగాను
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంబోధిసోమ శ్రీ ♦ రామరామ 6

సీ॥ దశరథాత్మజరామ ♦ దయఁగల్గిజూడుమా
నీదాసదాసుండ ♦ నేడురామ
పశుపతినుతనామ ♦ బంగారుశ్రీరామ
పరమపావననామ ♦ భవ్యరామ
ధర్మదేవతరామ ♦ దానవాంతకరామ
కారుణ్యగుణధామ ♦ కమలరామ
ఆశ్రయించితిరామ ♦ యానందసుశ్యామ
వరములివ్వరరామ ♦ భవవిరామ
గీ॥ పరమకళ్యాణరామనా ♦ భాగ్యరామ
వరమునీంద్రులరామనం ♦ దరకురామ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంబోధిసోమశ్రీ ♦ రామరామ 7

సీ॥ మానసంబున నిన్ను ♦ మరువక ధ్యానింతు
మపుకారముల నెల్ల ♦ మరగఁ జేయు
వాక్కున నీ నామ ♦ వాసిగ బల్కెద
వంకర గుణముల ♦ వదలఁ జేయు
కాయంబు నీదందు ♦ కష్టముల్ వచ్చిన
సంతసంబును నాకు ♦ సరిగఁ జేయు
కరముల చే నిన్ను ♦ కడు భక్తిఁ బూజింతు
పరమ సజ్జన గోష్ఠి ♦ బరగఁ జేయు
గీ॥ నీదయాధర్మ మనుచుంటిని ♦ నిక్కముగను
నాదు మొరవినిగావరా ♦ న్యాయమైన
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామ రామ 8

సీ॥ కరిని గాచిన రామ ♦ కనుగొంటి నిను రామ
పంతి మేలర రామ ♦ భక్త ప్రేమ
ద్రౌపది హితనామ ♦ ధరణిజకును రామ
పశుల కాపరి రామ ♦ ప్రణుత నామ
బ్రహ్మాది నుత రామ ♦ పరమ సద్గుణ సీమ
కరుణ గాంచిన రామ ♦ కదనభీమ
దీనరక్షక రామ ♦ దితి సుత హత రామ
దివ్య సుందర రామ ♦ ధీర రామ॥
గీ॥ కావు కావుము దయదో శ్రీ ♦ కార్య రామ
రమ్ము రమ్మింక తడవేల ♦ రామ రామ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామ రామ॥ 9

సీ॥ నీభక్తుఁడనురార ♦ నిన్నె నమ్మితిరార
పాలించరావేర ♦ పాపదూర
నీపాల బడినార ♦ నిరతంబు నేలరా
నిరుపమాకారనా ♦ నేరమేర
నాపాలి దొరరార ♦ సదయాగనవేర
భక్తజనానంద ♦ పాపమేర
ఎంమనుంటివిరార ♦ యేమంటివినురార
మందమునాగావ ♦ మరువరార
గీ॥ అనుదినంబున దలచితి ♦ దనుజహార
నన్ను రక్షించకున్నను ♦ నిన్ను విడర
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమశ్రీ ♦ రామరామ॥ 10

సీ॥ శ్రీరామచంద్ర నీ ♦ చిన్ని పాదంబుల
దరిశనమివ్వరా ♦ దయనుగాంచి
నీలమేఘశ్యామ ♦ నిర్దయుజూపకు
పాలించ నీవంటి ♦ ప్రభుడవంటి
దాశరథే యన్న ♦ ధర్మంబుదప్పక
కాచి రక్షించేటి ♦ ఘనుడవంటి
దీన రక్షణమును ♦ బూని యున్నావని
చాల నమ్మితినయ్య ♦ సంతరించు
గీ॥ కేసరితినింక నేవెడ ♦ వేతుబోక
ప్రత్యక్షణమునబ్రోవు ♦ వందనంబు
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 11

సీ॥ సీతామనోహరా ♦ చింతలు దీర్చరా
నీరూపుజూపరా ♦ నిర్విచార
నీనామ భజనమ్ము ♦ నిత్యంబునుకావను
నగరాజ సమధీర నమ్మినార
యెన్నెన్నొ విధముల ♦ యెంతొ వేడినగాక
పారవారగభీర ♦ పంచమేర
నినుమర్వకున్నార ♦ నీవాడనే రార
నీదాసుడను నేను ♦ నిజము రార
గీ॥ పరమ మునిమానస విహార ♦ ప్రాపుగార
నిరుపమాకార కరుణతో ♦ నేలుకోర
సంత గుడిపాటిపుర ధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 12

సీ॥ నిన్నెనమ్మితినయ్య ♦ నీ శేవవిడనయ్య
నన్ను బ్రోవవటయ్య ♦ నల్లనయ్య
దాపుచేరితినయ్య ♦ దయగనరావయ్య
జాగేలనోయయ్య ♦ చక్కనయ్య
శబరినేలితివయ్య ♦ చపలునినేనయ్య
దశగలరామయ్య ♦ కుశలులయ్య
నాస్వామినీవయ్య ♦ నగుబాటుగాదయ్య
తప్పులెంచకుమయ్య ♦ ధర్మమయ్య
గీ॥ యింతకాలంబుజరిగెనే ♦ పంతమయ్య
సుంతదయరాకయున్నదే ♦ చూడుమయ్య
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 13

సీ॥ జనకరాజకొమారి ♦ జన్మంబె జన్మంబు
భగవంతు చేతను ♦ భర్తయయ్యె
దశరథ కౌసల్య ♦ దాంపత్యమెయొప్పు
భగవంతు వారి ♦ బాలుడయ్యె
జానకిగన్నట్టి ♦ జనకుడే జనకుడు
భగవంతుడల్లుడై ♦ శుభలుటయ్యె
పరమాత్మ సేవించు ♦ పావనిదేజన్మ
భగవంతుడెప్పుడు ♦ బలుకుటయ్యె
గీ॥ నిన్ను గొనియాడువారల ♦ నిల్పుటయ్యె
నన్ను రమ్మనవేలనో ♦ న్యాయమయ్యె
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ। 14

సీ॥ వీనులున్నందుకు ♦ వినిరి శ్రీహరికథ
పృథుచక్రవర్తికి ప్రియమునహాహా
నయనంబులున్నట్టి ♦ నయముననుచెకొన్న
యర్జునుయానంద ♦ మందమహాహా
దేహంబుగల్గిన ♦ దివ్యసుఖంబుదె
భూపుత్రి జేసిన ♦ పుణ్యమహాహా
హస్తమ్ములున్నట్టి ♦ హాయినిగనుగొన్న
పవనునందనుదెంతొ ♦ భాగ్యమహాహా
గీ॥ ఇంతకును నిన్ను సేవించు ♦ టెలనునహాహా
చింతదీర్చవదేలనో ♦ చివరకహాహా
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 15

సీ॥ శ్రీరామునకు పూజ ♦ చేసిన చేతులు
            శ్రీరామ రామన్న ♦ జిహ్వ జిహ్వ
శ్రీరాము నిలువెల్ల ♦ చూచిన చూపులు
            శ్రీరాముపదముల ♦ శిరము శిరము
శ్రీరాము గొల్చిన ♦ చిత్తంబు చిత్తంబు
            శ్రీరాము కథవిను ♦ చెవులు చెవులు
శ్రీరాము దారినే ♦ కోరినపదములు
            శ్రీరామ దాసుల ♦ చెలిమి చెలిమి
గీ॥ దీనరక్షకయన్నదే ♦ దినముదినము
    సతము నీభజనజరుప ♦ చదువు చదువు
    సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
    రవికులాంబోధిసోమశ్రీ ♦ రామరామ 16

సీ॥ నాకర్మమేమయ్య ♦ నీకన్న దైవమే
            లేడంచు వేడినా ♦ లేచి రావు
నానేరమేమయ్య ♦ నినువిడనాడితే
            నిర్దయుండవుగావ ♦ నియతివిడకు
దీనబంధువుగావా ♦ దిక్కు జూడగరావా
            పరమపాలనకీవా ♦ ప్రభువుగావా
సాధురక్షణశీల ♦ సన్నుతగుణజాల
            పంతమదేలరా ♦ భక్తపాల
గీ॥ యేల నేజేయుదోషముల్ ♦ యెంచమేర
    ఈలుగల్గినవచ్చిన ♦ న్నేలుకోర
    సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
    రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 17

సీ॥ శ్రీరామ నీసేవ ♦ జేయుచుండెడివారి
సాంగత్యమిప్పించి ♦ సరిగ జేయు
శ్రీరామ నీరూపు ♦ నారూపు జూచెడు
భక్తసన్నిధిలోన ♦ బంపివేయు
శ్రీరామ నీనామ ♦ శ్రేష్ఠంబువల్కెడు
సిద్ధులలోనన్ను ♦ చిక్క జేయు
శ్రీరామ నీకథల్ ♦ నోరూర జెప్పెడి
పౌరాణికులయొద్ద ♦ బారవేయు
గీ॥ దురిత సంకల్పములదుంచి ♦ దూలవేయు
కలికిగుణములనన్నిటి ♦ గాలరాయు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 18

సీ॥ శ్రీరామ ప్రభువరా ♦ జెప్పెదవినుమురా
నీమోముజూపరా ♦ నిర్వికార
కరినిగాచినధీర ♦ కమలాక్షుడవినార
కనులకగుపడవేర ♦ కష్టమూర
శబరిరక్షణలేర ♦ జయజయరఘువీర
కన్నతండ్రివిరార ♦ నన్ను జేర
భక్తకోటిని జేర్చి ♦ పాలించమంటిరా
భయముపెట్టెదవేర ♦ భయవిదూర
గీ॥ నామనంబున యెంతొనిన్ ♦ నమ్మినార
సారెసారెకు దిప్పకు ♦ నూరకేర
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 19

సీ॥ పరమాత్మ నీ ప్రేమ ♦ పాటింపతరమా నె
శరణుజొచ్చిన ♦ విభీషణుని నేల
పరమాత్మ నీ ప్రేమ ♦ పాటింపతరమా నె
కోతిగుంపులనిండ ♦ కోతినావు
పరమాత్మ నీ ప్రేమ ♦ పాటింపతరమా నె
కోయబోయులజూడ ♦ కోయినావు
పరమాత్మ నీ ప్రేమ ♦ పాటింపతరమా నె
వనమృగంబులు నెల్ల ♦ వచ్చిచూడ
గీ॥ అహహా నీ ప్రేమమును సాటి ♦ నరయగలదె
కోటిసూర్యాపాయమైనను ♦ పాటిరావు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ। 20

సీ॥ కులమెక్కువనిమాది ♦ కులికేరు ప్రజలంత
గుహుడు యేకులమందు ♦ గుణుడునయ్యె
బలమున్నదనిమాకు ♦ ప్రభలుచుదిరిగేరు
యుడుత కేబలముండి ♦ యొప్పెభువిని
పురుషులమని మేము ♦ పొందుగాజెప్పేరు
శబరియేపురుషత్వ ♦ జయముగాంచె
నరజన్మమేమంచి ♦ మరిజన్మమున్నను
యేనుగుయేజన్మ ♦ మెత్తెచూడు
గీ॥ నియమితో నిన్ను ధ్యానింప ♦ నిపుణజన్మ
అంతకంటెను యెక్కువే ♦ మగుపడదిక
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 21

సీ॥ సాకేతపురధామ ♦ సజ్జనావనసీమ
సకలసద్గుణకామ ♦ సమరభీమ
మునులఁబ్రోచినరామ ♦ సురహరశ్రీరఘురామ
దారిజూపరరామ ♦ దయతోరామ
ప్రహ్లాదవరరామ ♦ పాలితశ్రీరామ
పతితపావననామ ♦ హితవురామ
గరుడవాహనరామ ♦ కలుషసంహారరామ
కరుణగాంచుమురామ ♦ దొరవురామ
గీ॥ తాటకినిజంపియాగంబు ♦ ధరణిరామ
చాగుచేయించినట్టికో ♦ సల్యరామ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 22

సీ॥ నీదయయేనాకు ♦ నిజమైనభాగ్యంబు
నీదయకన్నను ♦ యేదిసుఖము
నీదయలేకున్న ♦ నేజేయునది లేదు
నీదయదప్పిన ♦ లేదుసుఖము
నీదయజూపించు ♦ నిత్యంబుసుఖమివ్వ
నీరూపమేనాకు ♦ నిత్యసుఖము
నీచరిత్రముజదివ ♦ నేజెప్పుచుండెద
నీకథల్వినెదను ♦ నాకుసుఖము
గీ॥ నీభజనదప్పకుండిన ♦ నియతిసుఖము
నిన్నుగాంచనివారికి ♦ సున్నసుఖము
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమశ్రీ ♦ రామరామ॥ 23

సీ॥ శ్రీరామ పరమాత్మ ♦ చింతలు దీర్చరా
రావణసంహార ♦ రారబ్రోవ
మోహనాకారనీ ♦ ముద్దుమాటలు నాకు
బాగుగా జెప్పరా ♦ బ్రతుకు నీదయవు
నీకృపామహిముంచి ♦ నిత్యంబు నేలరా
బాపుము సంసార ♦ బాధములను
నీకటాక్షము గన్న ♦ పాకారి సుఖమొందె
నీకటాక్షము లేక ♦ నీర్గిసురు
గీ॥ తెల్ల శ్రీరామ శ్రీరామ ♦ కల్లగాను
యుల్లమందున నమ్మితి ♦ కొల్లగాను
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 24

సీ॥ శ్రీరామ నీనామ ♦ క్షేమంబు చెప్పెద
మాయ సంసారంబు ♦ మరుపుమయ్య
శ్రీరామ నీనామ ♦ సారంబు దెల్పెద
దుఃఖత్రయమ్ములు ♦ దుంచుమయ్య
శ్రీరామ నీనామ ♦ చింత నేమరువను
క్రోధాదిశత్రుల ♦ గూల్చుమయ్య
శ్రీరామ నీనామ ♦ స్థిరమును బల్కెద
గుణములమూటనిన ♦ నణగద్రొక్కు-
గీ॥ పరమమునిపాలనాపాలి ♦ భ్రాంతిదుంచు
శరణు జేసెద ధరణిలో ♦ శాంతినుంచు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 25

సీ॥ ఓనాథనీకథల్ ♦ ఒప్పుగావినువారి
జన్మంబెజన్మంబు ♦ జగతిలోన
ఓనాథనీనామ ♦ మొప్పుగాభజియింప
వారిదిపున్నెంబు ♦ వసుధలోన
ఓనాథనీదాసు ♦ లున్నట్టిస్తలమును
యుండినపురుషత్వ ♦ మూర్వలోన
ఓనాథనీదయ ♦ నెసరుగాబొందిన
పుట్టువేపుట్టువు ♦ పుడమిలోన
గీ॥ కరుణతోనన్ను నేలుము ♦ గరుడగమన
యిన్నినిజమని చెప్పెద ♦ యెంతటున్న
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 26
సీ॥ ఓదయాసాగరా ♦ యోదేనగావరా
గాచుటభారమా ♦ కన్నతండ్రి
శ్రీనాథబ్రోవరా ♦ చిత్తంబదేలరా
రాకున్ననీకన్న ♦ రాజులెవరు
దామోదరాయని ♦ దర్పంబుగాబిల్వ
జూపకుంటివిరూపు ♦ సుందరాంగ
రేపుమాపననేల ♦ దాపులోయుండగ
ప్రాపుగావటర ♦ నాపాలిదేవ
గీ॥ కపటమేలనునాపైని ♦ కానరార
చపలగుణములవిడగొట్టి ♦ సాకుకోర
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ। 27

సీ॥ శ్రీరామనిన్మది ♦ స్థిరముగాఁగొల్చిన
పుట్టుగిట్టుటలేమ ♦ పుడమియందు
శ్రీరామనిన్మది ♦ స్థిరముగాఁగొల్చిన
దుఃఖసుఖంబులు ♦ తొలఁగిపోను
శ్రీరామనిన్మది ♦ స్థిరముగాఁగొల్చిన
కడుకోర్కెలన్నియు ♦ కడకుబోవు
శ్రీరామనిన్మది ♦ స్థిరముగాఁగొల్చిన
యవగుణంబులుబోవు నడుగుబట్టి
గీ॥ నీదుభక్తికిమించిన ♦ దేదిలేదు
నాదుమొరవినవేమి ♦ నీపాదమెలను
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామ రామ 28

సీ॥ పగలురాతిరినీదు ♦ భజనజేయుచునుంటి
దాశరథేయంటి ♦ దయనుగంటి
శరణన్నదీనుల ♦ చాకువాడవటంటి
రక్షించుటకుముందు ♦ రమ్మనంటి
భక్తపాలనజేయు ♦ ప్రభువునీవేయంటి
పంతంబులుడుమంటి ♦ ఫలమటంటి
పలుమారునీకథల్ ♦ బహుగజెప్పగనుంటి
నీదయనేగంటి ♦ నిక్కమంటి
గీ॥ నక్కజిత్తులుబోగొట్టి ♦ నమ్మియుంటి
తిక్కగుణమునుబోగొట్టి ♦ తృప్తిమంటి
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 29

సీ॥ భక్తపాలనదేవ ♦ బ్రతికింపుమాదేవ
నయముజూపుముదేవ ♦ భయముదేవ
నందనందనుదేవ ♦ నారాయణుసుదేవ
మూలంబునకుదేవ ♦ మురళీదేవ
నానార్థములదేవ ♦ సమ్మతిననుగావ
దంతిగాచినదేవ ♦ ధరణిదేవ
పరమపావనదేవ ♦ ఫలమునిచ్చెడుదేవ
బలరామదేవ ♦ నాబ్రహ్మదేవ
గీ॥ రఘుకులంబునబుట్టిన ♦ రామదేవ
భావమందునయుండెడు ♦ వామదేవ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 30

సీ॥ శ్రీరామనీకంటె ♦ సెకులిచ్చునీనామ
మెక్కువయానెట్లు ♦ నెంతవరకు
నినుజూపుటకుముందు ♦ నీనామమేకదా
దారిజూపుచునుండు ♦ ధర్మమునకు
సూరినుజలనిపించి ♦ శుద్ధాత్ములనుజేసి
పరలునునీనామ ♦ మిరివిధరకు
బ్రహ్మహత్యాదుల ♦ పారదోలగజాలు
నీనామమహిమంబు ♦ నేటివరకు
గీ॥ గనుటవినుటయుగల్గెనీ ♦ కాలమునకు
అనుటమాత్రము ♦ నీదయయనుటవరకు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 31

సీ॥ శ్రీరామనీనామ ♦ చింతనము తేని
నేయంగ జేయంగ ♦ జేయుటయ్యె
నీనామమహిమంబు ♦ నిత్యంబుమరువను
పాలుమాలెదవేల ♦ పల్కకయ్య
ఓసుందరాకార ♦ నొకసారియుఁగరార
జాగేలనే సెదా ♦ చక్కసయ్య
సగుణనిర్గుణరూప ♦ సకలంబుగావగా
భారమానేనెంతో ♦ కోరితయ్య
గీ॥ దాగులాటలుమానవా ♦ ధర్మమయ్య
బాలభక్తులనేలవా ♦ పంతమయ్య
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 32

సీ॥ శ్రీరామనీకేమి ♦ జేసియుండెనహల్య
నల్లచట్టునుమించి ♦ నాతిజేయ
శ్రీరామనీకేమి ♦ జేసెనుయా శబ
రెంగిలిపండ్లను ♦ నెప్పుడోదినను
శ్రీరామనీకేమి ♦ జేసెనుయాగుహు
డభయమివ్వవెబ్రోవ ♦ శుభగుడనుచు
శ్రీరామనీకేమి ♦ జేసెవిభీషణు
లంకాపురంబిచ్చి ♦ రాజుజేయ
గీ॥ స్వల్పసేవకుమెచ్చెదు ♦ స్వామినీవు
కల్పతరువువునన్నేలు ♦ కపటరహిత
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ। 33

సీ॥ నీకృపామహిమచే ♦ నీమహాప్రభను గొంటి
నిర్మలంబుకేట ♦ నిజముగంటి
నీకృపామహిమచే ♦ నీసర్వజగమంటి
నీప్రకాశంబుగా ♦ నేనటంటి
నీకృపామహిమచే ♦ నిబ్బరంబునుగంటి
దాసజనులనుగంటి ♦ ఖ్యాతినంటి
నీకృపామహిమచే ♦ నిందలొందకయుంటి
రాకపోకలుగంటి ♦ లేకనుంటి
గీ॥ ఆకలెప్పుడులేదని ♦ యనుచునుంటి
తామసంబునువదలితి ♦ తగ్గుచుంటి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 34

సీ॥ భద్రాద్రిరఘురామ ♦ పావనగుణధామ
పాప్రాంతునినురామ ♦ భక్తరామ
వనవాసశ్రీరామ ♦ సనకాదినుతనామ
పవననందనురామ ♦ బలమురామ
కోదండవరరామ ♦ కువలయజనకామ
కమలాక్షుడవురామ ♦ విమలరామ
జనకజహృద్ధామ ♦ జగతిపాలనరామ
శరణంటినినురామ ♦ సరిగరామ
గీ॥ కులముగోత్రములెరుగని ♦ గొప్పరామ
కనులగంటినినిన్ను నే ♦ గానరామ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 35

సీ॥ ఓపరమేశ్వరా ♦ యోగీశబ్రోవరా
దీనజనోద్ధార ♦ నిక్క-గసర
ఓప్రేమసాగరా ♦ యోషప్రభాగావరా
దయాసింధుగంభీర ♦ దాసపోషర
ఓంకారప్రభురార ♦ యోదయానిధిరార
సారసాక్షవరారార ♦ ఘనసుమితవర
ఓరామరామరా ♦ మారామరామరా
సుగ్రీవరక్షరా ♦ సుజనహితర
గీ॥ సుతుపనంచనివేడితి • మతినిగసర
మతవిచక్షణ లేనిస ♦ మ్మతముగసర
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 36

సీ॥ పాపాలిదైవమా ♦ కాపాడిబ్రోవుమా
బ్రోవకున్ననుయేరి ♦ బ్రోచువారు
నాపుణ్య భాగ్యమా ♦ నన్నింతొగాంచుమా
గాంచకున్నను యేరి ♦ గాంచువారు
నాపెన్నిధానమా ♦ నాచెంతనుండుమా
నుండకున్ననుయేరి ♦ నుండువారు
నాప్రాణ సుగుణమా ♦ నామాటజెప్పుమా
చెప్పకున్ననుయేరి ♦ చెప్పువారు
గీ॥ లేరునాకింక నెవ్వరు ♦ లేరు యెవరు
దారిజూపింపనీకన్న ♦ కోరనెవరు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమశ్రీ♦రామరామ॥ 37

సీ॥ నీ నామ భజనమ్ము ♦ నిత్యంబు జేసిన
కామమోహములెల్ల ♦ గదలిపోవె
నీ దివ్య చరితంబు ♦ నిత్యంబు వినినచో
యిలకష్టజాలముల్ ♦ తొలగిపోవె
నీ భక్తి స్నేహంబు ♦ నిత్యంబు జేసినా
పాపసంఘములన్ని ♦ పగిలిపోవె
నీ ధ్యానమును సదా ♦ నియతితో నిల్పిన
మాయ సంసారంబు ♦ మాసిపోవె
గీ॥ విడివి నినువేడువారికి ♦ వరములివవె
అరయ నిన్నెంతవాడను ♦ నామకోవె
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 38

సీ॥ హేనాథ పలుమారు ♦ యోనాథయన్నను
తనివిదీర్చవు యేమి ♦ ధర్మమయ్య
హేశౌరి పలుమారు ♦ నాశౌరియన్నను
తృప్తి బొందించవది ♦ తృప్తటయ్య
హేప్రభూ పలుమారు ♦ మాప్రభోయన్నను
కలనైన రావదే ♦ కష్టమయ్య
హేబంధు పలుమారు ♦ తాబంధుయన్నను
తత్వార్థమునునివ్వ ♦ తప్పటయ్య
గీ॥ మానసంబున నిన్ను నే ♦ మరువనయ్య
మేలుజూపకయుండుటే ♦ చాలటయ్య
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 39

సీ॥ ఎన్నెన్ని విధముల ♦ సన్నుతించినగాని
కన్నెత్తి చూడవే ♦ కారణంబు
మున్ను జేసినపాప ♦ ములనైన జెప్పవు
గోపనం జేసినా ♦ కుచ్ఛితంబు
పాపపుణ్యమ్ముల ♦ పట్టిజూడకనీవు
మానంబుగాయుంట ♦ మానసంబు
పలువిధంబుల ♦ నిన్ను బిలచు చుండినగాని
రవ్వంత బలుకవే ♦ రక్షణంబు
గీ॥ దండి దొరవని నమ్మితి ♦ తక్షణంబు
మొండివాడను విడనింక ♦ ఖండితంబు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామమ 40

సీ॥ నీనామ మహిమచే ♦ గావంగ పతితులు
పావనులైరింక ♦ భాగ్యులైరి
నీచరిత్రను చద్వి ♦ నిక్కముగ భక్తులు
మరలజన్మములేని ♦ మహిమగనిరి
నీమంత్రమును సదా ♦ నేర్పుతో యోగులు
జపియించి వెలలేని ♦ జయముగొనిరి
నీరూపువీక్షించి ♦ నిశ్చలమతిబూని
పరముగాంచిరికొంత ♦ భయమువిడిరి
గీ॥ నిరుపమానందగోవింద ఘఃరవుమీరి
చేరియున్నాడనీదరి ♦ చేర్చుదారి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 41

సీ॥ పరమాత్మ నిన్ను నే ♦ పలుమారు నుతిచేయ
గనుపడి రక్షించి ♦ గావలేవె
ఎన్నెన్నొ విధముల ♦ నిన్ను బిల్చినగాని
తప్పకొయ్యను వచ్చి ♦ తేల్చలేవె
సతతంబు నీ సేవ ♦ సల్పుచుండితిగాని
సుంతదయతో నన్ను ♦ చూడలేవె
అంతటా నీవని యెంత జెప్పినగాని
కామక్రోధాదులన్ ♦ గాల్చలేవె
గీ॥ భక్తితో నిన్ను గొలిచిన ♦ పంతమిడవె
ముక్తినీవంచు యుంటినే ♦ మ్మనము నియవె
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామ రామ॥ 42

సీ॥ నీకన్న దైవంబు ♦ నాకున్న దెవరయ్య
మోసంబు బూనకు ♦ ముదమటయ్య
మరువక నీ నామ ♦ మంత్రంబు జపియింప
భయము దీర్చవదేమి ♦ పరువటయ్య
దిక్కులేకను యున్న ♦ దీనజనుండను
యెంత కాలము జరుప ♦ యిరువటయ్య
పుట్టినదాదిగా ♦ పట్టితి నీ దివ్య
పదములరయము నా ♦ పాలటయ్య
గీ॥ పట్టువిడుపులు లేక నే ♦ పట్టటయ్య
ఇట్టివాడవ నెరుగనే ♦ మట్టుకయ్య
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామ రామ 43

సీ॥ ఏసుఖంబునుగోర ♦ కెందరో భక్తులు
నీసుఖంబునుగోర ♦ వాసితోను
ఏసుఖంబునుగోర ♦ కెందరో యోగులు
నీసుఖంబునుగోర ♦ వాసితోను
ఏసుఖంబునుగోర ♦ కెందరో సాధులు
నీసుఖంబునుగోర ♦ వాసితోను
ఏసుఖంబునుగోర ♦ కెందరో సిద్ధులు
నీసుఖంబునుగోర ♦ వాసితోను
గీ॥ దాసపోషకనిన్నింక ♦ బాసిపోను
దాసు జేయనిఘటము కే ♦ వాసిపోను
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 44

సీ॥ బాల్యంబునుండినీ ♦ భజన జేయనుగంటి
సనుబ్రోవమనియంటి ♦ న్యాయమంటి
నీకథల్ యెప్పుడు ♦ నియతితో వినుచుంటి
నీదయన్ నాపైని ♦ నిలుపుమంటి
నీభక్తులతో చెల్మి ♦ నిత్య జేయుచునుంటి
నీమహాత్త్యము నెన్న ♦ నేమటంటి
శరణాగతత్రాణ ♦ బిరుదునీదనివింటి
పరులనమ్మనటపెద్ద ♦ కరువెయంటి
గీ॥ కామితార్థములిచ్చెడు ♦ కరుణగంటి
దేవదేవుడవనియంటి ♦ దేశమంటి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 45

సీ॥ రాజరాజపురామ ♦ రాగమ్ము శ్రీరామ
దరికిఁజేర్చుమురామ ♦ దయతోడ రామ
పరమ పావనరామ ♦ భరతు సేలినరామ
శరణు వేఁడెదరామ ♦ శరణురామ
నీలమేఘశ్యామ ♦ నిన్ను నమ్మితిరామ
ప్రేమ మీరఁగరామ ♦ ప్రియముఁరామ
సకల జీవులరామ ♦ సామ్రాజ్యహారిరామ
మాపు రేపునరామ ♦ మయమురామ
గీ॥ దాపుఁజేరినవారికి ♦ దాపురామ
ప్రాపుఁగోరినవారికి ♦ ప్రాపురామ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 46

సీ॥ నీధ్యాన్న మొనరింప ♦ నిశ్చలత్వమునియ్య
వేమయ్యధరలోన ♦ స్వామివయ్య
యందాక నీకునే ♦ నెదురు జూచెదనయ్య
సరసముగారావ ♦ సరసమయ్య
నమ్మినందులకింత ♦ నాయమ్ము జేకయ్య
సమ్మతించగదయ్య ♦ సమ్యసయ్య
వందనం బిచ్చెనయ్య ♦ బాధముల్ దుంచయ్య
సందేహమేమయ్య ♦ తొందరయ్య
గీ॥ గొప్పవాడవునీవని ♦ కోరితయ్య
అప్పదాసుని మొరవిను ♦ టందమయ్య
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 47

సీ॥ ఒకమాటు నీనామ ♦ మొప్పుగా దలచిన
బ్రహ్మ హత్యాదులు ♦ బ్రతుకగలవ
ఒకమాటు నీనామ ♦ మొప్పుగా దలచిన
దారిద్ర్యదుఃఖముల్ ♦ తగ్గిపోవ
ఒకమాటు నీనామ ♦ మొప్పుగా దలచిన
చిటికలో పనులన్ని ♦ చిక్కిపోవ
ఒకమాటు నీనామ ♦ మొప్పుగా దలచిన
సకలసంపదలన్ని ♦ చక్కగాన
గీ॥ యిట్టిప్రభువయ్య ♦ నాపాలనేలరావ
పట్టుగట్టిగబట్టితి ♦ నెట్టుతావ
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ(శ్రీ) ♦ రామరామ! 48

సీ॥ ఫలముగోరనికర్మ ♦ ప్రకటంబుగ జేసి
భగవంతుడాయని ♦ పలుకుచుంటి
సత్యంబుదప్పక ♦ సంసారముల్ జేసి
భగవంతుడాయని ♦ పలుకుచుంటి
వాదభేదములేని ♦ వైరాగ్యమునుబూని
భగవంతుడాయని ♦ పలుకుచుంటి
మోదఖేదములేని ♦ మోక్షంబునకుజూచి
భగవంతుడాయని ♦ పలుకుచుంటి
గీ॥ రేబగళ్ళనకనునిన్ను ♦ బాబుగంటి
దాబలంబునుయిచ్చినన్ ♦ ధరణిగంటి
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 49

సీ॥ మర్మంబులనుద్రుంచి ♦ మనసు నేకాగ్రజేయ
నుపమానమునునాకు ♦ కృపనునివ్వ
కామాదిగుణముల ♦ కడకుజిమ్మంగాను
నుపమానమునునాకు ♦ కృపనునివ్వ
తాపత్రయమ్ముల ♦ తగిలికొట్టగవలె
నుపమానమునునాకు ♦ కృపనునివ్వ
సజ్జనమ్ములపొందు చక్కగాలభించు
నుపమానమునునాకు ♦ కృపనునివ్వ
గీ॥ కృపకుపాత్రుడనయ్యెదు ♦ కృపనునివ్వ
చపలగుణములునణగెడు ♦ కృపనునివ్వ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 50

సీ॥ శాశ్వతంబగుపదవి ♦ సాధించవలెనన్న
నీపాదయుగళంబు ♦ కాపురంబు
సజ్జనంబులగోష్ఠి ♦ సంపాదనము జేయ
నీపాదరేణువుల్ ♦ నిజముసందు
జగతిలోనున్నట్టి ♦ సౌఖ్యంబులను బొంద
నీపాదతీర్థంబు ♦ నిజమునందు
లోకలోకములన్ని ♦ లోబరుపవలెనన్న
నీసఖమ్ములకాంతి ♦ నేనుగందు
గీ॥ పూజగోరిననీపాద ♦ పూజటందు
స్వామిగావలెయన నమ ♦ స్కారమందు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 51

సీ॥ రఘుకులజలనిధి ♦ రక్షకుండ ప్రమది
మరచియుండిననేను ♦ మనుటయెట్లు
నీదరిజేరగా ♦ నిన్నుసమ్మినవారి
నగనుసాధింతువా ♦ పాపదారి
అందుండియుంమునలేక ♦ యెంద్రైనయుంటివి
సందేహమేలనో ♦ సాధుభావ
సుతుడను నేనంచు ♦ గతినీవటంచును
బ్రస్తుతించుచునుంటి ♦ పరమపురుష
గీ॥ మనకులంబున రెండవ ♦ మాటగలదె
మునికులంబున కెల్లను ♦ మోదమివవె
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 52

సీ॥ సత్కర్మలనుజేసి సంశయంబునుబాసి
పూనితినీభక్తి ♦ పూర్ణముగను
భక్తిచెలిమియుజేసి ♦ పాపసంఘమువాసి
పూనితినీభక్తి ♦ పూర్ణముగను
శక్తికొలందినే ♦ జయమంటిధర్మంబు
పూనితినీభక్తి ♦ పూర్ణముగను
చెప్పినట్టునడచి ♦ తప్పునొప్పునుజూచి
పూనితినీభక్తి ♦ పూర్ణముగను
గీ॥ యింకయాలస్యమేలనో ♦ పంకజాక్ష
సమయమాయెనుదయచేయుమా ♦ సారసాక్ష
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 53

సీ॥ రామకృష్ణాయని ♦ నయమున బిలువగా
పలుకకుంటివి నీవు ♦ భక్తపాల
దీనబంధో యని ♦ దీనమతి నే గొల్వ
దయజూపకుంటివి ♦ తండ్రి యేల
పతితపావనయంచు ♦ సతతంబు నే నిను వేడ
గతి యేమొ యనకుంటివి ♦ క్షితిని చాల
ఓదయాసాగరా ♦ కావని చెప్పరా
కనికరంబును లేద ♦ కనకచేల
గీ॥ ఆర్తరక్షణ మాబోటి ♦ యార్తజనుల
పిలచి రక్షింపకున్నని ♦ పేరు యేల
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 54

సీ॥ శ్రీరామమంత్రంబు ♦ శిక్షతో పఠియింప
కున్నవారలు నుండి ♦ యుండకేమి
పండువెన్నెలబయల్ ♦ పాటించి చూడని
చదువు చదువటంచు ♦ చదువులేమి
తుదమొదల్లేనట్టి ♦ తుచ్ఛసుఖంబులు
కోరిన ఫలమేమి ♦ కోరకేమి
మీరనివ్యక్తపై ♦ మిడిమేలముగ బోయి
కొట్టిన ఫలమేమి ♦ కొట్టకేమి
గీ॥ వట్టిమాటలు నెన్నిన ♦ పట్టులేమి
గుట్టుదెలసెను మరువ నా ♦ పట్టునేమి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 55

సీ॥ శ్రీదేవనీకృతి ♦ చెప్పనీకవి యేల
పతిలేనిప్రాణాని ♦ బ్రతుక దేల
కరుణామయనిన్ను ♦ గాంచనికలి వేల
తలిదండ్రినిందించు ♦ తనయు లేల
సేయుసేవలునీకు ♦ సేయనితను వేల
పరులదిట్టెడుజన్మ ♦ బ్రతుక దేల
మోక్షంబుగోరని ♦ రక్షణీయను డేల
సూక్ష్మంబు నెరుగని ♦ సుదత దేల
గీ॥ దాక్షిణేయముగాంచని ♦ తండ్రి యేల
పెట్టిపోయనిమగవాండ ♦ పేరుచాల
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 56

సీ॥ దాశరథేయన్న ♦ దర్శనమివ్వవమా
నిను వేదకుదన్న ♦ నెనరునుంచు
కౌసల్యవరపుత్రి ♦ కరుణతో ననుగాంచు
పరమునివ్వవమటన్న ♦ పారజూడు
సిరికిపెన్మిటివన్న ♦ శిక్షించినను నేలు
సాక్షివినీవన్న ♦ సంతరించు
భరతలక్ష్మణయన్న ♦ బ్రతికింపుమనియన్న
స్థిరమునివ్వవమటన్న ♦ స్థిరమునివ్వు
గీ॥ చూడుశత్రుఘ్నుడన్నన ♦ సూక్ష్మదృష్టి
నోరు నొవ్వంగ నినుగూర్చి ♦ నుడువుచుంటి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 57

సీ॥ శ్రీరామయనినిన్ను ♦ చింతించువారికి
పేరవుయాపదల్ ♦ జెప్పవయ్యా
శ్రీరామయనినిన్ను ♦ చింతించువారికి
తెరుగులేవనివిందు ♦ ధరణియందు
శ్రీరామయనినిన్ను ♦ చింతించువారికి
యాకలిదప్పులు ♦ కాకపోను
శ్రీరామయనినిన్ను ♦ చింతించువారికి
మూడులోకములందు ♦ ముదమునందు
గీ॥ ఆహాహా నీదయ నిరుపమా♦నందమయ్యా
యిహపరంబులునివ్వ యిం ♦ కెవరురయ్యా
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 58

సీ॥ సందుగొందులయందు ♦ సర్వజీవులయందు
నెందుజూచిననీవు ♦ సందునుందు
భక్తబృందములందు ♦ భరతదేశమునందు
యితరదేశములందు ♦ యిరువునందు
యాకాశవాయువుల ♦ యగ్నియుజలమందు
పృథ్వీతత్వమునందు ♦ ప్రియమునందు
కులపర్వతములందు ♦ కలియుగంబులనుందు
వనములందునమునుచి ♦ వనములందు
గీ॥ సందులేకనుసంతట ♦ నుందువందు
చంద్రసూర్యులునీవని ♦ చక్కగందు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 59

సీ॥ శ్రీరామజయరామ ♦ సీతామనోహర
కనికరంబుననన్ను ♦ గావరార
శ్రీరామజయరామ ♦ సీతామనోహర
కన్నెత్తిజూచికా ♦ కరుణగనర
శ్రీరామజయరామ ♦ సీతామనోహర
పలుకరించిననాతో ♦ పాపమటర
శ్రీరామజయరామ ♦ సీతామనోహర
మునిశిగానవిలోల ♦ ముక్తినివర
గీ॥ యెన్నిసారులుయన్నను ♦ యిహామపరిమ
తప్పుజేసితివనినన్ను ♦ తరుమఘునమ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 60
సీ॥ నీకృపా మహిమచే ♦ నిందజెందకయుంటి
నీకృపా మహిమచే ♦ నిక్క-గంటి
నీకృపా మహిమచే ♦ నీకర్తనముగంటి
నీకృపా మహిమచే ♦ నీతిగంటి
నీకృపా మహిమచే ♦ నిబ్బరంబుగనుంటి
నీకృపా మహిమచే ♦ నేనునుంటి
నీకృపా మహిమచే ♦ నీరజాభవుగంటి
నీకృపా మహిమచే ♦ నిఖిలమంటి
గీ॥ నుండువరకును నీకృప ♦ నుండగంటి
దుండగీడులజేరక ♦ నుండగంటి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 61

సీ॥ ఓ రాఘవా యని ♦ నేకమారు స్మరియింప
మూడులోకములందు ♦ ముదము బొందు
ఓ రాఘవా యనిం ♦ కొకమారు స్మరియింప
మూలప్రకృతికిని ♦ చాలియుండు
ఓ రాఘవా యనిం ♦ కొకమారు స్మరియింప
పంచభూతంబుల ♦ ప్రభువుగాను
ఓ రాఘవా యనిం ♦ కొకమారు స్మరియింప
నీలోకమందున ♦ నిల్చిపోవు
గీ॥ కడకు నో రాఘవా యన ♦ కలుసు నీలో
విడక నో రాఘవా యన్న ♦ వీడె వాడు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామ రామ। 62

సీ॥ నా ప్రాణధనమని ♦ నమ్మినందులకిట్లు
మోసంబు జేయుట ♦ మోసమయ్యా
నా దైవమని నిన్ను ♦ నమ్మినందులకిట్లు
జాలిబుట్టక యుంట ♦ జాలినయ్యా
నా తండ్రియని నిన్ను ♦ నమ్మినందులకిట్లు
నిర్దయంబూనుట ♦ నిర్దయయ్యా
నా ప్రభువీవని ♦ నమ్మినందులకిట్లు
రక్షించకుంట ని ♦ రక్షటయ్యా
గీ। సాధుభావన జూపించు ♦ చల్లనయ్యా
కాదు లేదనకిట్టుల ♦ క్రమమటయ్యా
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామ రామ॥ 63

సీ॥ శబరియే బహుమతి ♦ చక్క జేసెనొ కాని
యేమి చేసి మహాత్మ్యంబు ♦ నెపుడొ నిడవె
మునిపత్ని యెన్నియొ ♦ మోహకేళుల నిచ్చెనో
పాదరేణువు పైని ♦ పడగ రాయి
మేఘనాథుని భార్య ♦ యేమేమి జేసెనో
భర్తతో వైకుంఠ ♦ పదవి నివ్వ
ఉడుత జేసిన కార్య ♦ మొప్పిన కార్యమా
యుగయుగంబుల కీర్తి ♦ నుంచినావు
గీ॥ అంతమాత్రము నేజేయ ♦ నైతి స్వామి
దంతినేలగ రానెమ్ము ♦ దత్తతో నయము
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 64

సీ॥ సంసారమను మహా ♦ సాగరంబున నన్ను
ముంచక దరి జేర్చు ♦ మురళిలోల
పతిసుతుల నేడుయా ♦ సంకెళ్లు తగిలించి
వంచింపకుర నన్ను ♦ వందనంబు
నాది నాదను యాస ♦ నయముగా బుట్టించి
యురికించకుర నన్ను ♦ యురుల బడను
నా దేహమిదియని ♦ నమ్మకంగలిగించి
చిక్కుబెట్టకు తండ్రి ♦ సాక్షి సోదు
గీ॥ క్రోధజాలము నందున ♦ కోలుపోక
నరకు దోషంబులందున ♦ నంటనీకు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 65

సీ॥ శ్రీరామచంద్రమా ♦ శ్రితజనానందమా
పార్వతీశ్వరస్తోత్ర ♦ పాహిపాహి
వరరామచంద్రమా ♦ బలరామచంద్రమా
భగవంతుడవునీవు ♦ పాహిపాహి
భాగ్యదేవేంద్రనై ♦ రాగ్య దేవేంద్రమా
పవను నందనుగన్న ♦ పాహిపాహి
గుణనిధి చంద్రమ ♦ గురురాజచంద్రమ
భయము మాన్పుమస్వామి ♦ పాహిపాహి
గీ॥ పాముకుండను జడుడను ♦ పాహిపాహి
భద్రిగుణముల వర్ణిల్లు ♦ పాహిపాహి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 66

సీ॥ నినుభజించిన వార్ని ♦ నిజముగా పోషింప
దానకంకణమున్న ♦ ధర్మమేమి
నీకథల్ వినువారి ♦ నిజముగా పోషింప
చక్రాయుధమునుండ ♦ జంకులేల
నీ సేవకులనంత ♦ నిజముగా పోషింప
కోదండమేయుండ ♦ కోపమేల
నీదాసదాసులన్ ♦ నిజముగా పోషింప
ఖడ్గంబుచేనున్న ♦ కావవేల
గీ॥ కన్నవారిని నేలను ♦ గదయునుండ
చూచిచెప్పనుమంచికో ♦ స్తుభమునుండ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 67

గీ॥ నీనామమహిమచే ♦ నిరుపమానందంబు
బొందితినయ్యనే ♦ క్షేమశయన
నీనామమహిమచే ♦ జ్ఞానంబుగలిగెను
నీ తేజమున నేను ♦ నియతిగంటి
నీనామమహిమచే ♦ నీభక్తులలోదూరి
భజనచేయుటగల్గె ♦ పరమసుఖము
నీనామమహిమచే ♦ వానలుగురుసుగా
పంటలుబండుగా ♦ భద్రియశేము
గీ॥ నీదునామంబువర్ణింప ♦ లేదుజగతి
లేదునింకొకదైవంబు ♦ రాదుజగతి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 68

సీ॥ జానకీనాథ నీ ♦ చరణ సన్నిధిదప్ప
యితరచోట్లకునన్ను ♦ యీడ్వకయ్య
జయరామనీమధు ♦ చరితామృతముదప్ప
యితరరుచులటంచు ♦ యీడ్వకయ్య
పతితపావన నీదు ♦ భక్తిమార్గముదప్ప
యితర మార్గములకు ♦ నీడ్వకయ్య
వైరాగ్యపురుషనీ ♦ వరమంత్రమునుదప్ప
యితరమంత్రములంచు ♦ నీడ్వకయ్య
గీ॥ శ్రీరమారమణయనుట ♦ జెప్పుమయ్య
కామసంకల్పములదుంచి ♦ కావుమయ్య
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 69

సీ॥ అల్పసుఖములకై ♦ దాశను విడఁగొట్టి
శాశ్వతానందంబు ♦ సరగునివ్వుమ
యల్పమిత్రులతోడి ♦ కల్పనంబునుగొట్టి
సజ్జనంబుల కలిమి ♦ సరగునివ్వుమ
యల్పధనమ్మున ♦ కైకుత్రియుత్నముసల్ప
నధనమ్మును ♦ సరగునివ్వుమ
యల్పవరమ్ముల ♦ నడుగను జేనింక
తిరిగి వైకుంఠంబు ♦ సరగునివ్వుమ
గీ॥ వ్రతములన్నిటనినుగొల్వ ♦ సహితమునివ్వుమ
గతియునీవనిగొల్చితి ♦ కరుణగనుమ
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ! 70

సీ॥ సర్వేశ్వరానీకు ♦ సంకల్పమే మొకో
హీనసంసారంబు ♦ పూనిసేయ
మాయసంపదలిచ్చి ♦ మమతలుగల్పిరావు
నేమిటికో తెల్పు ♦ దేమిసేతు
దారసుతాదులకా ♦ తాప్రిళ్ళలోనిడికించి
కష్టపెట్టుటకుంచి ♦ శ్రమముదప్పి
దుఃఖసుఖమ్ముల ♦ దోయియగాజన్నిట్లు
యేమిలాభముసేకు ♦ నెంతవరకు
గీ॥ పాపపుణ్యము లేలనో ♦ నాపుటకును
కోపతాపములన్నిట ♦ గూల్చుచుదికను
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ! 71

సీ॥ నారదవాల్మీకు ♦ లారసినినుగొల్వ
కడుభక్తినిచ్చియు ♦ గావలేదె
అంబరీషాదుల ♦ నాపూర్వభక్తుల
సంచితంబుగనాద ♦ రించలేదె
నయనారుజయదేవ ♦ నామదేవులనిప్పు
సంచితంబుగనాద ♦ రించలేదె
తులసిమాధవదాసు ♦ నలతుకారాముల
సంచితంబుగనాద ♦ రించలేదె
గీ॥ రామదాసకబీరుల ♦ రక్షణమ్ము
జేసితివిగానినేనన్న ♦ జేయవేమి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 72

సీ॥ నీపాదజలములు ♦ నిజముగాశిరమందు
దాల్చినగుహుడేమి ♦ తపముజేసె
నీపాదకమలముల్ ♦ నిజముగాశిరమందు
ధరియించెహనుమంతు ♦ ధర్మమేమి
నీపాదములకొల్వ ♦ నిత్యంబుమరువని
లక్ష్మణస్వామియే ♦ లక్ష్యముంచె
నీపాదదర్శనమ్ ♦ నెప్పుడుగోరెడు
భరతుడేభాగ్యమ్ము ♦ బాగజేసె
గీ॥ ప్రతిదినమ్మునతమయద్ధ ♦ లతిముదమున
హృదయకమలములందువ ♦ హించెసీత
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 73

సీ॥ పతితపావననిన్ను ♦ నుతియించుటకునాకు
నిశ్చలత్వమునిమ్ము ♦ నెమ్మితోడ
పతితపావననీదు ♦ పరమరహస్యంబు
కర్ణేంద్రియంబుల ♦ క్రిమతబంపు
పతితపావననీదు ♦ యతిసుందరంబును
ముదముతో కనులకు ♦ నొసగనిమ్ము
పతితపావననీదు ♦ పాదపద్మమ్ములు
నంటుభాగ్యముమాకు ♦ సంటనిమ్ము
గీ॥ చిత్తమందుననీవుండు ♦ చిత్తమిమ్ము
మరలకుండెడుభక్తిని ♦ మరలనిమ్ము
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామ రామ॥ 74

సీ॥ శ్రీరామచంద్రనీ ♦ చిత్తంబుగనిపెట్టి
బ్రహ్మదేవునికైన ♦ భాగుగాదు
సామజవరదనీ ♦ సౌందర్యమింతన
నాదిశేషునకైన ♦ నలవిగాదు
పావనచరితనీ ♦ బలపరాక్రమంబెన్న
యలబృహస్పతికైన ♦ నలవిగాదు
బుధజనవినుతనీ ♦ బుద్ధితత్వము నెంచ
బ్రహ్మరాణికినైన ♦ పట్టువడున
గీ॥ కోసలాపురవరనీదు ♦ వాసినెన్న
దాసజనులకునలవియె ♦ ధరణిలోన
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 75

సీ॥ యాపుణేఖనుబట్టి ♦ యాపుజేయుదమన్న
యాగములన్నిటన్ ♦ యాగనీవు
నీవుండుస్థలమేదో ♦ నిక్కమెంచెదమన్న
స్థలమహాత్మ్యము మొదల్ ♦ తరముగాదు
నీదుసంచారంబు ♦ నిజముగండమటన్న
సంచారమంతకు ♦ జతనుపడదు
స్వాంతమందుననీవు ♦ సాంఖ్యగందమటన్న
పడియుంతికునలవి ♦ యసలెకాదు
గీ॥ సేయునదిలేకనామంబు ♦ వ్రాయుచుంటి
వినుచునుంటినినీనామ ♦ మనుచునుంటి
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ॥ 76

సీ॥ సప్తకోటులలోన ♦ చాలినమంత్రంబు
తారకమనివింటి ♦ తత్త్వవిదుల
మూర్తిత్రయమ్మున ♦ మూలంబునీవని
చదివితిగ్రంథముల్ ♦ చాలచాల
మత సమూహములందు ♦ మనువనునీయొక్క
మహిమచెప్పకవేరు ♦ మహిమగలదె
భువనంబులకునాది ♦ పురుషుండవనినిన్ను
నమ్మికొల్చెదనయ్య ♦ సమ్మతింపు
గీ॥ నమ్మినమ్మనివారికి ♦ నయముగనవు
మోక్షమడిగితినయ్యనిక్ ♦ మోహనాంగ
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 77

సీ॥ దశముఖసంహార ♦ దయతోడ నేలర
యనినిన్ను బాడగా ♦ యఘములుడుగు
రామకృష్ణాయంచు ♦ ప్రేమతో బల్కిన
మరలజన్మపురాక ♦ మడియునయ్య
సురరక్షకాయని ♦ చూచిచెప్పిననిన్ను
కోరితలుండినభువి ♦ కోలుపోవె
యాదినారాయణా ♦ యవతారపురుషమా
యనినుతించెడివారి ♦ ధనముసుఖము
గీ॥ సంతసంబుననినుగొల్వ ♦ సరసులకును
చింత లేదసివింటినే ♦ చివరవరకు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ (శ్రీ) ♦ రామరామ 78

సీ॥ సర్వభూతములందు ♦ సర్వశబ్దములందు
సర్వశాస్త్రములందు ♦ సాక్షివైతి
వేదంబులునునాల్గు ♦ వేదాంతఫణితికి
తోరివలన్నిటికీవె ♦ తోడ్పవైతి
నిర్గుణంబులజూడ ♦ నియతిగుణంబుల
తీర్థక్షేత్రములును ♦ తిరిగినీవె
కలజగంబులయందు ♦ కర్మకాండలయందు
సర్వజలములందు ♦సర్వమందు
గీ॥ నేటికింకనుజెప్పుట ♦ తోటలందు
నాటపాటలయందు నే ♦ చోటులందు
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ (శ్రీ) ♦ రామరామ 79

సీ॥ ఓపరమాత్మునికి ♦ యోముకుందాయని
పిలుచుచుంటిని నిన్ను ♦ పలుకవేమి
యోపరమేశ్వరా ♦ యోదయానిధియని
స్మరణ చేసితినింక ♦ కరుణగనుము
యోదీనమందార ♦ యోకేశవాయని
మాటిమాటికినంటి ♦ మరుపుగలద
యోరఘుపుంగవా ♦ నారాయణాయని
నీసేవ చేసితిని ♦ నిర్మలాత్మ
గీ॥ యింతకఠినంబు బూనుట ♦ ఎందుకయ్య
యేమిచేసిన నేనేమి ♦ చేయగలను
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ (శ్రీ) ♦ రామరామ 80

సీ॥ నీమీదిపద్యముల్ ♦ నేరచించితిగాని
పరులపద్యమునంటు ♦ పట్టబోను
నీచరిత్రము చెప్ప ♦ నేబూనితినిగాని
చరితముల్ నేనేమి ♦ చదువలేదు
నీదుదర్శనభాగ్య ♦ నియతిగోరితిగాని
దర్శనంబును నేను ♦ దాచలేను
నీపాదములుసదా ♦ నెరనమ్మితినిగాని
మదిలోననింకొక ♦ మాటగాదు
గీ॥ నీదుదయలేక కాయంబు ♦ నిలువరాదు
సాధుజనపోషవినుమిక ♦ చాలుచాలు
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 81

సీ॥ నాదేవదేవరా ♦ సన్నుతిమురహార
మాటలోపలరాని ♦ మంచిగార
నాపాపపరిహార ♦ నామొరవినరార
నీపాప్రియగోరితి ♦ నిర్వికార
నాచింతలెడబాపి ♦ ననునడతేర్చరా
కారకుండవునీవు ♦ కడకురార
నాయిష్టమునుగర ♦ ననుకనులగాంచర
గాంచుటనేరమా ♦ కలుషహార
గీ॥ ఆపదోద్ధారననుబ్రోవ ♦ పాపమటర
కోపమేలర నీవాడ ♦ పాప్రిపుగార
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 82

సీ॥ ఎన్నిసాములుబిలచి ♦ విన్నవించినగాని
కన్నెత్తిచూడవే ♦ కమలనయన
యెన్నివిధములనిన్ను ♦ సన్నుతించినగాని
రానికారణమేమొ ♦ రామరామ
యెన్నికీర్తనలందు ♦ నిన్నుబాడితిగాని
మారుమాటయురాదు ♦ మహిమగనను
యెన్నిపద్యములైన ♦ నిన్నెచెప్పితిగాని
నన్నునమ్మవదేమి ♦ న్యాయమౌనొ
గీ॥ చదువులన్నిటనిన్ను నే ♦ చదివితయ్య
ముదము మీరగ నీకృప ♦ ముదమునియ్య
సంతగుడిపాటి పురధాము ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 83

సీ॥ నీపాదపద్మముల్ ♦ నెరనమ్మికొల్చెద
సాధుభావననాకు ♦ సమతనివ్వ
కావ్యంబులల్లనీదు ♦ కావ్యంబుజదివెద
దోషపుంజములన్ని ♦ దూరీకరించు
భక్తజనావళి ♦ భక్తిపాటతోడగలసెద
ముక్తిదయసేయు ♦ శక్తికొలది
రామతారకమంత్ర ♦ రాజంబునమ్మెద
నీలోకమునుజేర్చు ♦ నిశ్చయముగ
గీ॥ కరుణగల్గియుయున్నంట ♦ గాదనాక
భేదమెంచకననుబ్రోవు ♦ లేదనాకు
సంతగుడిపాటి పురధామ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ రామరామ। 84

సీ॥ జలబుద్బుదముబోలు ♦ జన్మంబు యిదియని
నిన్నునమ్మితిరామ ♦ నన్నుబ్రోవు
సారంబులేని సం ♦ సారమంచనిమది
నిన్నునమ్మితిరామ ♦ నన్నుబ్రోవు
కలతోటి సమమని ♦ కలియుగంబిదియని
నిన్నునమ్మితిరామ ♦ నన్నుబ్రోవు
ఎండమావులబోలు ♦ నుండుసంపదయని
నిన్నునమ్మితిరామ ♦ నన్నుబ్రోవు
గీ॥ సచ్చిదానందరూపనీ ♦ సరణిగన్న
వారికేమినయాపద ♦ వచ్చునటర
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 85

సీ॥ సదిశాశ్వత మేది ♦ యేదిసత్యమటన్న
యేది నీనామంబు ♦ కాదువినుము
రూపంబులన్నిట ♦ రూపసేయుదటన్న
యేదినీరూపంబు ♦ కాదుకాదు
సంపద లన్నిటన్ ♦ సమము చెప్పెదమన్న
నీసంపదకుసరి ♦ నిజముకావు
బలమేదొయని నేను ♦ పరిజూచితిగాని
బలములన్నిటనీదు ♦ బలములావు
గీ॥ ప్రేమ నీప్రేమకునురాదె ♦ ప్రేమమైన
మాయమూటలుగావివి ♦ మంచి నెంచు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 86

సీ॥ సాలోక్య పదవని ♦ సాదుపుంగవులంత
సహసంబుగానిన్ను ♦ తరచుచుందురు
సామీప్యపదవని ♦ సచ్చరితులుమెందు
గడిచినగినియుకు ని ♦ న్నడుగుచుందురు
సారూప్యమునివించె ♦ సయ్యమీంద్రులువాద
భేదంబులును నుడ్డి ♦ బీదలైరి
సాయుజ్యమము జెంద ♦ మాయుజ్యమమునంత
గోటమీటినవారి ♦ పాటుగనుడు
గీ॥ భాగవతులును నీనామ ♦ భజనగోర
పిందుగోవింద యనుకుందు ♦ యిందురార
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 87

సీ॥ ఇంతకాలముండి ♦ యెంతొవేడినగాని
సుంతబలుకవదేమి ♦ సుందరాంగ
నీవుదేవుడవని ♦ నిన్నునమ్మితినయ్య
దయజూపకుంటివే ♦ ధర్మమయ్య
పిరికినిబోగొట్టి ♦ దరికిజేరగనెట్టి
ధైర్యంబుబోధించు ♦ తరళనయన
సారెసారెకునిన్ను ♦ సన్నుతించుటకాని
మారుబల్కుటలేదు ♦ మదనజనక
గీ॥ వీరరాఘవనన్నిట్లు ♦ వేదనేయ
నేరమేమియుజేసితో ♦ నీకునెంత
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 88

సీ॥ కీరపండరియందు ♦ జేరియుండినవాడ
ననుబ్రోవునీవాడ ♦ నల్లవాడ
భక్తులకోరికల్ ♦ బహుగదీర్చెడురేడ
పాలింపరారస ♦ ద్భక్తనీడ
దివ్యసుఖములనివ్వ ♦ దిక్కునీవనివేడ
రక్షించబూనుమా ♦ రక్తితోడ
ఆశ్రయించినవారి ♦ కభయమిచ్చెడువాడ
దాసానదాసుడ ♦ దయనువేడ
గీ॥ అప్పదాసునిమొరవిను ♦ గొప్పవాడ
తప్పులెన్నకునాపైని ♦ ధర్మమీడ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 89

సీ॥ తండ్రి ప్రహ్లాదుని ♦ తగహింసపెట్టగా
తెలియకపోయెనా ♦ దీనబంధొ
కరిమకరికిజిక్కి ♦ గాసిల్లునందాక
తెలియకపోయెనా ♦ దీనబంధొ
సీతరావణుచేత ♦ చిక్కి-దుఃఖించెను
తెలియకపోయెనా ♦ దీనబంధొ
గోపన్న ఖైదులో ♦ వాపోవునందాక
తెలియకపోయెనా ♦ దీనబంధొ
గీ॥ అహహానీచర్య లెన్నంగ ♦ నద్భుతంబు
దాపుజేరినవాడను ♦ తారకాంబు
సంత గుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ 90

సీ॥ శ్రీరామనీసేవ ♦ జేయువారలకెల్ల
వైకుంఠపదవిని ♦ వరుస నొసగ
శ్రీరామనిన్మది ♦ చింతించువారికి
కోరినకోర్కెల ♦ తీరనివవె
శ్రీరామనీకథల్ ♦ జెప్పుచుంజెడివారి
కేదివచ్చినమీాది ♦ మోదమివవె
శ్రీరామనీమీాది ♦ చిత్తముంచినవారిక్-
తిరుగేమిలేదని ♦ ధరణిజెప్పి
గీ॥ ప్రతిదినంబును నేనింత ♦ బ్రతిమిలాడ
వచ్చిచూడవుశరణని ♦ వచ్చువాడ
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 91

సీ॥ సీభ క్తపరులకు ♦ నిత్యకష్టముబెట్టి
తిరిగిబ్రోచుటనీకు ♦ సరసమయ్య
ఒకటివచ్చినవారి ♦ కొకటిరాగొరుట
వాలుజేసితిపింక ♦ మేలటయ్య
నీపేరుదలచని ♦ పాపాత్ములకునెల్ల
తగినసంపదలివ్వ ♦ దగవటయ్య
ధనమునిచ్చియుగుణమ్ ♦ దాచిపెట్టెదవింక
నీకేమికష్టము ♦ పోకునయ్య
గీ॥ దాకపోకలుగల్పింప ♦ దాకుమయ్య
పోకువారల మరలను ♦ పోకుమయ్య
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 92

సీ॥ భయములన్నియుదీర్చి ♦ పాలింపుమారామ
పాలింపకున్నను ♦ ప్రభువునెవడు
తాటకిసంహార ♦ దయదప్పితేయిట్లు
దయజూచువారేరి ♦ ధరణియందు
సంశయంబునుద్రుంచి ♦ సాకకుండిననన్ను
సాకువారెవ్వరీ ♦ లోకమందు
తాపంబుబోగొట్టి ♦ పాపంబువిడగొట్టి
కోపంబుజల్లార్చు ♦ నాపలేను
గీ॥ జానకీరామ జయరామ ♦ జయతురామ
కామితార్థములిచ్చెడు ♦ స్వామిరామ
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ(శ్రీ) ♦ రామరామ 93

సీ॥ ఎందుల కీజన్మ ♦ మెత్తించితివొ కాని
సందియంబులతోడి ♦ చావవలసె
ముందువెన్క లుగాన్క ♦ మోహంబులో బడి
మునిగి పోవుటకన్న ♦ మూలమేది
స్థిరమేదొ గానక ♦ స్థిరమునుగాంచుటే
మంచిగా దీనికి ♦ పెంచినావు
సంసారమనుపెద్ద ♦ సంద్రంబులో ద్రోసి
యొడ్డెక్కి కూర్చుంటి ♦ వడ్డుపడక
గీ॥ నీకు మేలేమి ఓటుజేయ ♦ నేటివరకు
పోటిలేదనియ నెదవ ♦ చాటువరకు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 94

సీ॥ దీనుజనోద్ధార ♦ దివ్యసుందరకార
పలుమారుబిలచితిన్ ♦ భక్తపాల
నిరపరాధినియంచు ♦ నిక్కమ్ము జెప్పగ
పగవానివతుగనన్ ♦ వంపులేల
పతితపావననిన్ను ♦ సతతమ్ము స్మరియింప
హితవు జెప్పవదేల ♦ గతినిజూపి
నీవె దేవుడవని ♦ నీకాళ్ళకును మ్రొక్క
జూచిచూడనియట్లు ♦ జూచుటేల
గీ॥ నీదుదాక్షిణ్యమున్నను ♦ నేతిబీర
కాయసామెతగాబోలు ♦ గరుడగమన
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 95

సీ॥ నే జేయుశోధనం బెంత ♦ నే నెరిగెదవిందా
రాజరాజులరాజ ♦ రాజవైన
నాదుసంకల్పంబు ♦ న్యాయంబుగాదోకో
చెప్పుమునన్నైన ♦ జేయువాడ
మూలంబుగానక ♦ మునిగిపోవుచునుంటి
సారంబుదెలియక ♦ సాగుచుంటి
యెట్టులైననినుజేర ♦ పట్టుదలమ్మెగపట్టు
చిక్కిపుసందాక ♦ చింతవిడను
గీ॥ దయయుసత్యంబు శాంతంబు ♦ ధర్మపదము
సమయభయంబులబోధించి ♦ సన్ను నేలు
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 96

సీ॥ కష్టమెంతటిదైన ♦ కష్టించెదనుగాని
నినుబాయుకష్టంబు ♦ నిలుపలేను
సుఖదుఃఖములరెంటి ♦ చూచుచుండెదగాని
చూపకుండిననిన్ను ♦ చూడలేను
తోడెవ్వరునులేక ♦ నాడుచుందునుగాని
నీతోడుదప్పితే ♦ నిల్వలేను
చుట్టపక్కములెల్ల ♦ తిట్టిరోసినగాని
నీపట్టువదలియు ♦ నిలువగలన
గీ॥ కాలమొకరీతినడచిన ♦ కడకుబోను
పాలుమాలక చెప్పుము ♦ జాలిబోను
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ 97

సీ॥ మతితప్పిపోనీక ♦ మంచిమార్గమునందు
నడిపించ నెవ్వర ♦ నాథనాథ
సత్యమార్గమునందు ♦ సరణితప్పకపోవు
బుద్ధినిబుట్టించు ♦ పూర్ణమయుడ
పాపసంఘమునందు ♦ బడగబోనీకను
మనసునందునన్నుండు ♦ మంచిస్వామి
సర్వజీవులయందు♦ సమరసత్వమువిల్పు
జ్ఞానమిమ్మంటిని ♦ జ్ఞానదేవ
గీ॥ బాధలన్నియుమాన్పుము ♦ వనజనాభ
కన్నతండ్రివటంచును ♦ క్రమముదప్ప
సంతగుడిపాటి పుర ధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమశ్రీ ♦ రామరామ॥ ౯౮

సీ॥ నీదయయుండిన ♦ నీరజగర్భుండు
పదాడులోకంబుల ♦ సేమజేసె
నీదయయుండిన ♦ బీదలందరుతిగ్గె
యణిమాదిసిద్ధుల ♦ నందినారు
నీదయయుండిన ♦ నిత్యదేవతలంత
బలవంతులసురుల ♦ గెలచినారు
నీదయయుండిన ♦ మీాదవానరులంత
పేరుప్రఖ్యాతికి ♦ పెరిగినారు
గీ॥ నీకుదయలేనిచోనేది ♦ నెగడబోదు
నీదయకుసాటియయినది ♦ లేదులేదు
సంతగుడిపాటి పుర ధామ♦సత్య కామ
రవికులాంభోధిసోమ(శ్రీ)♦ రామరామ। 99

సీ॥ ఏకాలమున కేది ♦ నెటులవచ్చునో కాని
తెలియ దెవ్వరి కైన ♦ కలియుగంబు
మొదలకీజన్మ ♦ యిటులవచ్చెనో కాని
తెలియ దెవ్వరి కైన ♦ కలియుగంబు
వచ్చినతరువాయి ♦ తెచ్చువారాసుఖములే
తెలియ దెవ్వరి కైన ♦ కలియుగంబు
పోవుటతప్పను ♦ పోరపాటు లేకుండ
తెలియ దెవ్వరి కైన ♦ కలియుగంబు

గీ॥ యుగయుగంబులనిట్టులే ♦ యుంచినావు
నగవుగాదనిచూడుము ♦ తగవుగాదు
సంతగుడిపాటిపురధామ ♦ సత్యకామ
రవికులాంభోధిసోమ శ్రీ ♦ రామరామ 100

సీ॥ నీలమేఘశరీర ♦ చాలకాలమునుంచి
వేడుచుండెటివాడ ♦ వీడబోకు
వసుధలో వాలాగ్న ♦ వంశంబు వెంకమ
రాజుకు పౌత్రుండ ♦ రాట్కులుండ
రంజిల్లు కోటమ ♦ రాజు శేషాంబకు
సుతుడనైపుట్టితి ♦ సోదరుండ
చిలకమ్మ పిచ్చమ్మ ♦ నలరామచంద్రున
కగ్రజుండను నే స♦ మగ్రముగను

గీ॥ వెంకటప్పలరాజు నా ♦ పేరువినుము
వెంకయార్యుని శిష్యుండ ♦ నింకగనుము
సంతగుడిపాటి పురధామ ♦ సత్యకామ
రవికులాంభోధి సోమ శ్రీ ♦ రామరామ॥ 101

శ్రీ

శ్రీ రామ రామ శతకము సర్వము

శ్రీ రామచంద్రున కంకితముగా సంపూర్ణము

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



## కీర్తన 1

1 రామా రామాయనుమ । శ్రీరాముని పదములుగనుమ ॥శ్రీ॥
తామసగుణములు విడుమ । నిపృధస్యాశవాసు వెమనమ ॥శ్రీ॥
2 సీతారామాయనుమా నీ । చింతలుదొలగునుమనమా
అతిప్రేమనుగనుముమనమయా । నందము జెందుముమనమ ॥శ్రీ॥
3 పతితపావనయనుమ సి । పాపముదొలగునుమనమ
హితవిపైనస్థితిగనుమ యి । తరుణమునుంచిదిమనమ ॥శ్రీ॥
4 హరిహరిహరిహరియనుమ నీ । అవగుణములు పోగనుమ
బిరబిరబిరబిరయనుమనీ । బిడియముదొలగునుమనమ ॥శ్రీ॥
5 ఇలమందడమునమనమ యా ॥ ఇనకులతిలకునిగనుమ
అలవెంకయార్యపదమనుమయి । అప్పదాసు మొరవినుమ ॥శ్రీ

## కీర్తన 2

1 పండరివిఠలుడేడె । పుండరీకనాథుడేడె
అండజవాహనుడేడె । కొండయెత్తినధీరుడేడె ॥పండరీ॥
2 నల్లనల్లనివాడె । నామములుగలవాడె
యెల్లలోకమువాడె । యెందు వెదకినలేడె ॥పండరీ॥
3 నవరత్నభూషణుడె । నారాయణుడె
అవగుణముల్లేనివాడె । అంతటనుండువాడె ॥పండరీ॥
4 దయచూపులువాడె । భయమెల్లబాపువాడె
ప్రియరాజ్యధాముడె । అయయొయొం వెళ్ళినాడె ॥పండరీ॥
5 కరినినేలినవాడె । నిరుపమకారుడె
వరములొసగువాడె । మురళీప్రియలోలుడె ॥పండరీ॥

6 గోపరిపాలకుడె । తాపసవందితుడె
ఆపదోద్ధారకుడె । పాపపరిహారుడె ॥పండరీ॥
7 ధర బైటముంజులూరి । పురభక్తపోషకుడె
మరచినమరపురాడె । మందరగిరిధారుడె ॥పండరీ॥
8 అప్పదాసుని రేడె । యానందనిలయుడె
జెప్పనలవిగాడె । సిరిప్రాణనాథుడె ॥పండరీ॥

## కీర్తన 3

జయరామా సీతారామ । దయరాదా దశరథరామ
ప్రియచరితసీతారామ । అయోధ్యపట్టాభిరామ ॥జ॥
1 గజవరదా సీతారామ । కరుణాలవాల రామ
భజియించితి సీతారామ । పరిపాలన జేయవె రామ ॥జ॥
2 గౌరీనుతసీతారామ । కౌసల్యభాగ్యమరామ
కోటిరాసీతారామ । కోపముబూనకు రఘురామ ॥జ॥
3 మునిమానస సీతారామ । మునియాగముబ్రోచినరామ
వనవాస సీతారామ । వనచర పావన రఘురామ ॥జ॥
4 ఆలించవె సీతారామ । అప్పలదాసుని ప్రభురామ
పాలింపవె సీతారామ । భవపాపవినాశనరామ ॥జ॥

## కీర్తన 4

1 పండరినాథ పండరినాథ పండరినాథ
అండనీ వేడుచునుంటి అఘహరనాథా ॥జయపండరి॥
2 నిరతమునీభజన మరువ మురళీనాథ
పరమపురుష పాండురంగ । భవహరనాథా ॥జ॥

3 నిన్నేమని సన్నుతిరా । నిరుపమాకార
అన్నా ననుగావరార । అహల్యోద్ధార ॥జ॥

4 విఠల విఠల విఠల విఠల । విఠ్ఠలనాథ
వికోపపాల బ్రోవరా శ్రీ । విశ్వసునాథా ॥జ॥

5 మందహాసగర్భ కృపావేష । సుందరవేషా
పాదే అప్పలదాసుని । పరిపాలయ శ్రీ ॥జ॥

## కీర్తన ౫

1 సీతారమణా రామరామ । చింతలుదీర్పవె రామరామ
మాతాపితరుడవీవెరామ । పాతకహరణా రామ ॥సీతా॥

2 సర్వజగన్మయ రామరామ । నిర్వికార శ్రీరామరామ
సర్వరక్షకా రామరామ । సాధుసుశీల రామరామ ॥సీతా॥

3 నీపాదంబులు రామరామ । నిజముగసన్నుతిరామరామ
నా పాపహర రామరామ । ననుగావవే శ్రీరామరామ ॥సీతా॥

4 ఎన్నోవిధముల రామరామ । సన్నుతిజేసిన రామరామ
కన్నులకగపడవేర రామ । కరుణామృతమియ్యరాద రామ ॥సీతా

5 అప్పలదాసుని రామరామ । నొప్పగనేలవె రామరామ
అప్పాగావవె రామరామ । అనాదాశ్రయ రామరామ ॥సీతా॥

## కీర్తన ౬

విఠలె విఠలె విఠలె విఠలే । శ్రీపాండురంగ ॥ విఠలెవిఠలె।
విఠలే విఠలే

1 విఠలేమురదానవారి । విఠలే శ్రీపుండరీక
విఠలే జయదేవా విఠలే । నీతుకారాం ॥విఠలె॥

2 సక్కుబాయివిఠలే విఠలే । సచ్చిదానంద ॥సక్కు
విక్కమీవెయనుచునమ్మి । చక్కగనీభజనజేసి
ముక్తిభూపాలవిఠలే । ముక్తినెవిఠల ॥విఠలే॥
3 నామదేవ విఠలే విఠలే । నయనారుభక్త ॥నామ
కామజనక విఠలే । కరుణార్ద్ర హృదయవిఠలే
కామారివినుత విఠలే విఠలే ప్రేమాబాయి ॥విఠలె॥
4 కూర్మదాసవిఠలే విఠలె కులశేఖరాళ్ ॥కూర్మ॥
నిర్మలానందవిఠలే నిరుపమాకార విఠలే
కర్మబంధ హరణా విఠలే । కరిరక్షవిఠలే ॥విఠలె॥
5 గోపబాల విఠలె విఠలే । గోపికలోల ॥గోప॥
తాపస స్తోత్రి విఠలె । పాపాపరిహారవిఠలె
ఆపదోద్ధారవిఠలె । అప్పదాసు విఠలె ॥విఠలె॥

కీర్తన 7

1 రామభజనజేయుటకభిమాన మదేల
నీమనంబు యితరులకు । నిచ్చుటయేల ॥శ్రీరామ॥
2 జన్మపరంపరల జిక్కి । చావగనేల
జన్మరహితమగుపదవికి । జడియగనేల ॥శ్రీరామ॥
3 దూషణభూషణములంచు । దూరగనేల
శేషశయను మదినిల్పిన । చింతనీకేల ॥శ్రీరామ॥
4 సర్వముభగవానుడంచు । చాటవదేల
నిర్విచారమగుపదవి । నేలవదేల ॥శ్రీరామ॥
5 విషయకోరికలనుగోరి । వినుటమేల
విషయమునగనేమొతెలసి । విడువవదేల ॥శ్రీరామ॥

## కీర్తన ౮

1 పాండురంగ నన్నుగావ ! భారమదేవ ॥శ్రీపాండురంగ
పుండరీకాక్ష నిన్నువిడన । పతితపావన ॥శ్రీపాండురంగ

2 సక్కుబాయినిగాచినట్టి । సామివిగావ
మోక్షగతిక్షించనీకు ॥ ముక్తిమదేవ ॥శ్రీపాండురంగ

3 పుండరీకునాజ్ఞనునీ । పుండగలేద
పండరిభక్తాళ్లికెల్ల । కొండవుగాద ॥శ్రీపాండురంగ

4 జ్ఞానదేవుకోర్కెనీవు । కరుణనునినవె
మానవాధములకునీవు । కానగరావె ॥శ్రీపాండురంగ

5 నామదేవ జయదేవ । నయనారుభక్తుల
ప్రేమతోడ బ్రోచినట్టి । ప్రభోనీవెగా ॥శ్రీపాండురంగ

6 కరిరాజునుకష్టేచ్చెన । నోరవునీవెకా
నరవర నన్నాలాగున । దరిచేర్చెవెరా ॥శ్రీపాండురంగ

7 పరమపురుషనీనామము । దురితహారణం
వరఅళ్వలదాసపాల । శరమునిన్నెన్న ॥శ్రీపాండురంగ॥

## కీర్తన ౯

1 అడుగడుగో శ్రీవిఠలు ఓ భక్తులార
ఓభక్తులార ఓసుజనులార ॥అడు॥

అడియేఁదాసులమన్న । విడువకబ్రోచువాడడుగడుగో
2 దిక్కునీవెయన్నట్టి దీనులనుగాచుప్రభు

చక్కగాను సక్కబాయి । చిక్కదీర్చినట్టి దేవు ॥పదు॥
3 యెంతటిపాపాత్ములైన । యేమరక గొలచిన
సంతోషమున నేలు । సామజరక్షణుం ॥డదు॥
4 భక్తజనులబ్రోవదలచి । పాండరీపురమందు వెలసి
ముక్తినొసగుచుండెడి । మురళీప్రియలోలుడు ॥అదు॥
5 కటిపైహస్తములుదాల్చి ! ఇటుకరాతిపైనిలచి
పటుతరముగ అభయమొసగు। పార్థసారధిప్రకటముగ ॥అదు॥
6 అప్పలదాసుని నేలు ॥ అజహరనాధుడు
తప్పకమన ప్రార్థనవిని । యిష్టముతోరక్షించుస్వామి ॥అదు॥

## ఆరగింపు పాట

1 ఆరగించు శ్రీరఘురామ । అయోధ్యాపురిసీతారామ ।
సారమైనపనసతొనలు । దోరమామిడిఫలంబులు ॥ఆ
2 పచ్చికొబ్బరి పంచదార । పానక వడపప్పుద్రాక్ష
స్వచ్ఛమైన నెయ్యి మీగడ । దెచ్చియుంచినారమిచట ॥ఆ॥
3 బలేకమలఫలములు । బత్తాయిసీతాఫలములు
భ ీయనేజొరుగు । పాయసంబు జేసితిమి ॥ఆ॥
4 మధురమైన చక్రపొంగలి ।మనసు దీర్పపులిహోరు
సాధుజీవదధ్యోజనము । మేధాకర్పురచక్రకేళి ॥ఆ॥
5 వెంకటప్పలరాజపోష ॥ వేదవేద్యపరమపురుష
పంకజాక్షపాపశోష ! పాలించుభవవినాశ ఆ॥

## మంగళహారతి

1 హారతిదిగో రామశ్రీరామ జయరామరఘురామ । జయహార
మారుతివినుతవినుమురామ । మంగళంబునీకు
మమ్మేలుమపదానకు నీపోకు గతి మాకు ॥జయహార
2 శబరిఫలములందిన । జయరామమంగళంబు
చేకొనుముసంబరంబు మీకిదెవందనంబుఫలంబు ॥జయహా
3 భక్తజనులబ్రోమిసట్టి । భాగ్యమీవెగావ
పరమార్థమీవెదేవ పతితులనుబ్రోవలేవ పరభావ ॥జయ
4 జనకరాజతనయను । జేపట్టినట్టిదేవ
జగమంతనీవెగావ సతతంబుబ్రోవలేవ సమభావ ॥జయహా
5 ధారుణిముచ్చర్లపుర । దాసపోషణనీమ
దయానిధేరామ ధరణిఅప్పదాసుధామ తారకనామ ॥జయ

## లాలిపాట

లాలిశ్రీజయరామ । లాలిరఘురామ
పాలింపవేమమ్ము । పట్టాభిరామ ॥లాలి॥
1 భక్తపాలనజేయు । ప్రభువీవెరామ
ముక్తినొసగెడురామ । మూలమివెరామ
భక్తితోకొలచితిమి । పతితులమురామ
రక్తిగామమ్మేలు । రఘుకులోద్ధామ ॥లాలి॥
2 ఘనముగాకౌసల్య । గర్భమునబుట్టి

మునియాగమునుగాచి । మునమఃజూ పెట్టి
వనరుగామునిసతికి । వాసిరాబట్టి
చనువుగాహరువిల్లు । దునిమి జగజట్టి ॥లాలి॥

3 సీతనువరియించి । స్త్రీపురుషులకును
ఖ్యాతిజూపించితివి । కరుణతోడుతను
నీతి లేకను కైక । నినువనములకును
మీతండ్రికిని జెప్పి। మిమ్ముబంపగను ॥లాలి॥

4 జనకునాజ్ఞనుబొంది ! జానకినిగూడి
వనవాసమునుజరుప । వైదేహితోడ
అనుజతోగలసియును । వనచరులతోడ
వనధిబాధించియును । మునిసురలుబాగడ ॥లాలి।

5 లంకేశునిసునిమి । రక్కసులగొట్టి
లంకవిభీషణున్ । రాజ్యాంబుగట్టి
పొంకముగజానకిని । భూమిచేపట్టి
వెంకటప్పలరాజ । వినుతిగొన్నట్టి ॥లాలి॥